

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 24 ఏప్రిల్ 2024



# వైసీపీ రేబిస్ వచ్చిన కుక్క... అందరూ కలిసి తన్ని తరిమేయాలి



* జగన్ బొక్కేస్తోంది ప్రజాధనం.. మన ధనం అని గుర్తించండి
* జగన్ అవినీతి వల్ల నాకేం నష్టం అనుకోకండి
* వైసీపీ అనేది కోడి కాదు.. కట్ల పాము
* సాక్షి పత్రికకు దోచిపెట్టిన రూ.930 కోట్లతో మత్స్యకారులకు హార్బర్లు నిర్మించవచ్చు
* పిఠాపురాన్ని వ్యవసాయ, ఉపాధి, ఆధ్యాత్మిక సిరుల కేంద్రంగా తీర్చిదిద్దుతా
* ఉప్పాడ వారాహి విజయభేరి యాత్ర సభలో శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'జగన్ చేస్తున్న అవినీతి వల్ల నేను వ్యక్తిగతంగా నష్టపోయేది ఏంటీ..? ఆయన అవినీతి ప్రభావంతో నాకేం సంబంధం... అది నాకెలా నష్టమవుతుంది అని చాలామంది అనాలోచితంగా మాట్లాడుతున్నారు. దీనికి ఉదాహరణగా పిఠాపురం నియోజకవర్గంలో అమీనాబాద్ లో ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ఫిషింగ్ హార్బర్ నిర్మాణాన్ని తీసుకోండి. ఈ హార్బర్ నిర్మాణ ప్రతిపాదనలు రూ.422 కోట్లు. దీనివల్ల 20 వేల కుటుంబాలకు బతుకు భరోసా ఏర్పడుతుంది. కానీ జగన్ ప్రభుత్వం దాన్ని పూర్తి చేయలేదు. తప్పుడు ప్లాన్ తో నిర్మాణం మొదలుపెట్టడం వల్ల ఇద్దరు మృతి చెందారు. ఎన్నో పడవలు నాశనం అయ్యాయి. హార్బర్ నిర్మాణం అటకెక్కింది. రూ.422 కోట్లు ఉంటే ఎన్నో మత్స్యకార కుటుంబాలకు జీవితం ఇచ్చే హార్బర్ కు జగన్ ప్రభుత్వం రూపాయి విదిలించలేదు. కానీ అదే సమయంలో తన సొంత పత్రిక సాక్షి కోసం జగన్ ప్రభుత్వం గత అయిదేళ్లలో వెచ్చించిన సొమ్ము ఎంతో తెలుసా... అక్షరాలా రూ.930 కోట్లు. అంటే ప్రజల పన్నుల ద్వారా వచ్చిన సొమ్మును వారి కోసం, వారి జీవనం కోసం వెచ్చించడం మానేసి, తన జేబులు నింపుకొన్న వ్యక్తి జగన్' అని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. వారాహి విజయభేరీ యాత్రలో భాగంగా మంగళవారం పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "జగన్ నియమించిన వాలంటీర్లతో సాక్షి పేపర్ కొనాలని ప్రతి ఒక్కరికీ రూ.200 చొప్పున అదనపు ఛార్జీలు ఇచ్చాడు. అయిదేళ్లలో దీని ద్వారా రూ.330 కోట్లు కొల్లగొట్టాడు. ఇక సాక్షి పత్రికలకు ప్రభుత్వం ఇచ్చిన ప్రకటనల ఖర్చు రూ.600 కోట్లు మేర పక్కదారి పట్టింది. మొత్తంగా అయిదేళ్లలో రూ. 930 కోట్లు పైబడి ప్రజల సొమ్ముకు గండి కొట్టారు. 40 మంది సాక్షి ఉద్యోగులను ప్రభుత్వంలోకి తీసుకొచ్చి వారికి ప్రజాధనం దోచి పెట్టాడు. ఇదంతా ప్రజలకు సంబంధించిన సొమ్ము. వారి కోసం ఖర్చు చేయాల్సిన డబ్బు. అంతా ఎక్కడికి వెళ్తోందనేది ప్రజలు స్థిమితంగా ఆలోచించాలి. నా వ్యక్తిగత సొమ్ము పోలేదు అనుకుంటే తప్పు.

**★ బీసీ, ఎస్సీ, ఎస్టీల నిధులు మళ్లించేశాడు**

ఓ బ్యాంకులో మేనేజర్ గా ఉన్న వ్యక్తి మనం దాచుకున్న డబ్బును సొంతానికి వాడుకుంటే ఊరుకుంటామా..? మన ఆస్తులను తనఖాపెడితే ఊపేక్షిస్తామా..? ప్రజలు జగన్ అవినీతి మీద జాగ్రత్తగా ఆలోచించాల్సిన సమయం ఇది. మాట్లాడితే నా బీసీలు, నా ఎస్సీలు అనే జగన్... వారి డబ్బులే పక్కదారి పట్టించాడు. దీనిపై ప్రజలంతా చర్చించాలి. అన్న వచ్చాడు.. అంతా ఇచ్చాడు.. అన్నొచ్చాక జరిగింది.. అని గుడ్డిగా అనుకోకుండా వెనుకున్న అసలు అవినీతిని గుర్తించాలి.

**★ ఎమ్మెల్యే అంటే పిఠాపురం ఎమ్మెల్యే అనేలా పనిచేస్తా**

నాకు వ్యవసాయం అన్నా, ఆధ్యాత్మికత అన్నా ఎంతో ఆసక్తి. పిఠాపురం నేలలో ఉన్న గొప్పదనం నన్ను అమితంగా ఆకట్టుకుంటుంది. ఇక్కడ మత్స్యకారులున్నారు... వరి రైతులున్నారు.. ఉద్యాన రైతులున్నారు... సెరీకల్చర్ ఉంది. అన్ని రకాల వ్యవసాయం ఉన్న నేల ఇది. అలాగే శ్రీ పూరుహూతిక అమ్మవారి శక్తి పీఠం, అటు శ్రీ పాద శ్రీ వల్లభుడి పీఠంతో పాటు ప్రసిద్ధి చెందిన బంగారు పాప దర్గా, చరిత్ర కలిగిన ఆంధ్రా బాప్టిస్టు చర్చిల మేలు కలయిన ఈ నేల. అద్భుతమైన సముద్ర తీరం, మరోవైపు పచ్చటి పంటల మణిహారంగా కనిపించే పిఠాపురాన్ని అని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటాను. నాకు అన్ని మతాల మీద గౌరవం ఉంది. అన్ని ధర్మాల మీద గౌరవం ఉంది. ఈ రోజు నామినేషన్ వేయడానికి వెళ్లే ముందు ఓ తల్లి క్రీస్తు ప్రార్థన చేసింది. "నీవు యెహోవా శిరసున భూషణ కిరీటముగానూ... నీ దేవుడి చేతిలో రాజకీయ మకుటముగానూ ఉందువు" అంటూ చేసిన ప్రార్థన ఎంతో అపురూపం అనిపించింది. ఆ తల్లికి పాదాభివందనం చేసి బయలుదేరాను. సర్వధర్మాలు, సర్వ మతాలు బాగుండాలి అనుకుంటాను. ఏ భారతీయుడైనా అలాగే అనుకోవాలి. పిఠాపురాన్ని సైతం వ్యవసాయ, ఆధ్యాత్మిక కలబోతల గొప్ప ప్రాంతంగా తయారు చేస్తాను. ఎమ్మెల్యే అంటే పిఠాపురం ఎమ్మెల్యేలా ఉండాలనేలా... నియోజకవర్గం అంటే పిఠాపురం నియోజకవర్గంలా ఉండాలనేలా తయారు చేస్తాను. అందంగా ఉప్పాడ బీచ్ కారిడార్ ను తయారు చేస్తాను. అలాగే గత వందేళ్లలో ఉప్పాడ సముద్ర తీరం 320 మీటర్ల మేర కోసుకుపోయింది. దీనికి నిపుణులతో కలిసి సమగ్రంగా కోతను ఆపేలా, ముంబయి తరహాలో పటిష్టమైన గట్లను నిర్మించేలా చూస్తాను. దేశమంతా పిఠాపురం వైపు తిరిగి చూసేలా చేస్తాను.

*** కాకినాడ ఎస్ఈజడ్ అసలు లక్ష్యాన్ని నెరవేరుస్తాం**

అంబేద్కర్ వంటి మహనీయులు, జై భీం నినాదం నాకు గుండెల్లో ఉంటాయి. అదే నాకు స్ఫూర్తి. ఎస్ఈజడ్ లు నా రాజకీయ పోరాటానికి అసలు కారణం. ఓ రైతు రింగు రోడ్డు కోసం పొలం పోగొట్టుకున్న పరిస్థితుల్లో "ఊళ్ల కోసం రోడ్లు వేయడం చూశాం కానీ.. రోడ్ల కోసం ఊళ్లను తీసేయడం చూడలేదు" అన్న మాట నన్ను ఎంతగానో కదిలించింది. నేను సోషలిస్టు కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన వాడిని. కాకినాడ ఎస్ఈజడ్ లో నష్టపోయిన ప్రతి రైతుకు కచ్చితంగా పరిహారం అందేలా చూస్తాను. 2009లో ప్రారంభించిన ఎస్ఈజడ్ లో ఇప్పటి వరకు పరిశ్రమలు రాలేదు. రైతులు మాత్రం బలయ్యారు. యాజమాన్యం చేతులు మారి, ఇప్పుడు అరబిందో చేతిలో ఉంది. నేను కాకినాడ ఎస్ఈజడ్ రైతుల కోసం నిలబడతాను. రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం. ఆ భూముల్లోకి పరిశ్రమలు వచ్చేలా బాధ్యత తీసుకుంటాం. నేను మధ్య తరగతి నుంచి వచ్చినవాడిని.. వారి కష్టాలు తెలుసు. మీ కష్టాలకు భుజం కాస్తాను. ఎస్ఈజడ్ పేరుతో రైతుల వద్ద నుంచి నామమాత్రపు ధరకు సేకరించిన 10 వేల ఎకరాలు ధారధత్తం చేశారు. ఎంతో మంది రైతుల కన్నీళ్లు చూశాను. రైతులకు ఒకటే చెబుతున్నా మన పిల్లలకు కచ్చితంగా ఇక్కడే ఉపాధి తీసుకొస్తాను. నన్ను నమ్మి గెలిపించండి.. రైతులు, చేనేత కళకారులు, మత్స్యకారులు, సగటు కూలీల గళం అవుతాను. వారి గొంతునై అసెంబ్లీలో పోరాడుతాను.

**★ నా పోటీ జగన్ తోనే...**

ప్రజలకు ఇచ్చిన ఏ హామీ నెరవేర్చకుండా కల్లబొల్లి కబుర్లు చెబుతున్న జగన్ తోనే నా పోటీ. ఆయన ప్రజాధనాన్ని మింగేస్తున్న తీరు, వ్యవస్థలను నాశనం చేస్తున్న విధానంపైనే పోరాడుతాను. మత్స్యకారులకు హార్బర్ కట్టిస్తానన్నాడు. జెట్టీలన్నాడు. అయిదేళ్ల విలువైన కాలాన్ని ఇస్తే ఇప్పటి వరకు చేసిందేమీ లేదు. కేవలం మత్స్యకారులకే కాదు అన్ని వర్గాలకు తీరని ద్రోహం చేసిన జగన్ మీదనే నా పోరాటం. అతడి మీదనే నా పోటీ. వైసీపీ తరఫున ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు రాత్రి వేళల్లో వచ్చి భయపెట్టడం కాదు.. పగలు రావాలి. ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. పిఠాపురం నియోజకవర్గంలోని నాగులపల్లి గ్రామంలో యువత ప్రభుత్వ టీచర్లు కావాలని కల కన్నారు. అలాంటి వేలాది మంది యువతకు వైసీపీ ప్రభుత్వం డీఎస్సీ వేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొట్ట మొదటిగా మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వేస్తాం. యువత ఏదైనా అడిగితే కోడి గుడ్డు పొదుగుతోంది అని చెప్పే వైసీపీ నాయకులు వారిని నిలువునా మోసం చేశారు. వైసీపీ అనేది కోడి కాదు.. అదో పెద్ద కట్ల పాము. తన గుడ్లను తానే తినే పెద్ద కట్లపాము. కేంద్రానికి వెళ్లి బలంగా మాట్లాడాలి అంటే శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ లాంటి వ్యక్తి కావాలి. ఎంతో కష్టపడి బ్రాండ్ క్రియేట్ చేయగల సమర్థుడు. ఉప్పాడ చీరకు ప్రపంచవ్యాప్తంగా బ్రాండ్ తీసుకురావాలంటే ఉదయ్ శ్రీనివాస్ లాంటి యువకుడితోనే సాధ్యం అవుతుంది. ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు అందరికీ ఓట్ల బదిలీ జరగాలి. జనసేనకు తెలుగుదేశం బలం అయితే, తెలుగుదేశానికి జనసేన బలం కావాలి. మనకు బీజేపీ పెద్ద బలం అవుతుంది.

**★ రాజకీయాల్లో విభేదాలు ఉండొచ్చు... కక్షలు ఉండకూడదు**

నేను దశాబ్దంపాటు రాజకీయాల్లో ఉన్నాను. వర్మ గారు రెండు దశాబ్దాల నుంచి రాజకీయాలు చేస్తున్నారు. రాజకీయాల్లో పాలసీలపరంగా విభేదాలు ఉండొచ్చు. అంతే తప్ప వ్యక్తిగత కక్షలు ఉండకూడదు. జగన్ అధికారంలోకి రాగానే కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డాడు. మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు గారి లాంటి వ్యక్తిపై అక్రమ కేసులు బనాయించి జైల్లోపెట్టాడు. నేను ఆయన్ను కలవడానికి వెళితే మీ మీద రాజకీయ రంగు పులుముతారని అంతా మాట్లాడితే .... అలాంటి తాటాకు చప్పుళ్లకు భయపడే వ్యక్తిని కాదని రాజమండ్రిలో చంద్రబాబు గారిని కలిసి బయటకు వచ్చిన వెంటనే మద్దతు తెలిపి అండగా నిలబడ్డాను.

**★ తోడబుట్టిన చెల్లినే వదల్లేదు... మన ఇంట్లో ఆడవాళ్లు ఒక లెక్కా**

ఈ మధ్య ఒక ఇంగ్లీష్ ఛానల్ కు ఇంటర్వ్యూ ఇచ్చాను. వాళ్లు నన్ను అడుగుతూ జనసేన పార్టీని చంద్రబాబుకు అమ్మేశారని జగన్ విమర్శిస్తున్నారు దీనిపై మీ స్పందన ఏంటని అడిగారు. జగన్ ఏమీ లాల్ బహదూర్ శాస్త్రి, అటల్ బిహారీ వాజపేయి కాదు. 32 అవినీతి కేసుల్లో నిందితుడు. ఐదేళ్లుగా బెయిల్ పై బయట తిరుగుతున్నాడు అని చెప్పాను. అతను కూడా మాట్లాడుతున్నాడు అన్నాను. ఆడబిడ్డలకు ఒకటే చెబుతున్నాను.. ఈ ఎన్నికలు చాలా కీలకం. మన భవిష్యత్తుకు సంబంధించిన ఎన్నికలు. ఓటు వేసేటప్పుడు చాలా జాగ్రత్తగా వేయండి. జగన్ తన సొంత చెల్లెళ్లకే గౌరవం ఇవ్వని వ్యక్తి. వారి వ్యక్తిగత జీవితాలను సోషల్ మీడియాలో పెట్టి తిట్టించాడు. ఆయన ముఖ్యమంత్రి అయిన తరువాత దాదాపు 30 వేల మంది ఆడబిడ్డలు అదృశ్యమైపోయారు. అటువంటి వ్యక్తికి మరోసారి ఛాన్స్ ఇస్తే మన ఇళ్లల్లో ఆడవాళ్లకు రక్షణ ఉంటుందని గ్యారెంటీ లేదు. ఈ ఎన్నికల్లో ఓటుకు రూ. 10 వేలు అయినా ఇచ్చి ప్రజల్ని కొనాలని చూస్తారు. అవి మన దగ్గర దోచుకున్న డబ్బులే అని గుర్తుంచుకోండి.

**కొనసాగింపు 2వ పేజీలో...**

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం








బుధవారం, 24 ఏప్రిల్ 2024


**★ మమ్మల్ని తిట్టేటపుడు సంతోషపడకండి... అది రేపు మీదాకా వస్తుంది**

నేను రైతాంగ సమస్యలు, మత్స్యకారుల కష్టాలు, చేనేతల బాధలు, ప్రభుత్వ పాలసీల గురించే మాట్లాడాను.. మాట్లాడతాను. అంతే తప్ప వ్యక్తిగత విమర్శలు చేయను. నేను యాడ్స్ లో నటిస్తే కోట్ల రూపాయలు వస్తాయి. కానీ చేయలేదు. దానికి కారణం పవన్ కళ్యాణ్ అనే వాడు గొంతు విప్పితే అది ప్రజలకు మంచి జరగాలన్నదే ఆకాంక్ష. నేను బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్నది కేవలం చేనేత వస్త్రాలకు మాత్రమే. నేను ప్రభుత్వ పాలసీల గురించి మాట్లాడితే వైసీపీ అధినాయకుడు నా వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడతాడు. రాజకీయాలతో సంబంధం లేని నా భార్యను తూలనాడుతాడు. నాతో విడిపోయి గుట్టుగా బతుకుతున్న వాళ్లను రాజకీయాల్లోకి తీసుకొస్తాడు. జగన్ సతీమణిని నేను భారతీ గారు అనే సంబోధిస్తాను. అది నా సంస్కారం. చంద్రబాబు గారి సతీమణిని శాసనసభ సాక్షిగా దుర్భాషలాడారు. నన్ను, చంద్రబాబు నాయుడు గారిని అన్నప్పుడు వైసీపీ కార్యకర్తలు సంతోషపడకండి. మీకు రేపు అలా జరుగకూడదంటే చాలా జాగ్రత్తగా ఆలోచించి ఓట్లు వేయండి.

**★ మత్స్యకారుల భవిష్యత్తుకు మాదీ గ్యారెంటీ**

మత్స్యకారులకు సంబంధించి అరబిందో, ఓఎన్జీసీ, రిలయన్స్ పైప్ లైన్స్ వల్ల చాలా ఇబ్బందులు ఉన్నాయని ప్రజలు చెబుతున్నారు. కూటమి అభ్యర్థులను గెలిపిస్తే కేంద్రంతో ఉన్న సత్సంబంధాలతో, కంపెనీలతో మాట్లాడి మత్స్యకారులకు న్యాయం జరిగేలా చూస్తాం. పరిశ్రమల వల్ల తీర ప్రాంతాలు కాలుష్యం బారిన పడకుండా చూసుకుంటాం. వ్యర్థజలాలు శుద్ధి చేసిన తరువాతే సముద్రంలోకి వదిలేలా చర్యలు తీసుకుంటాం. మత్స్యకారుల కోసం నిర్మించిన సామాజిక భవనాలను వైసీపీ ప్రభుత్వం గ్రామ సచివాలయాలుగా మార్చేసింది. పెళ్లిళ్లు, వేడుకలు, సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలంటే మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం రాగానే సామాజిక భవనాలు నిర్మిస్తాం. ఆధునిక సదుపాయాలతో తుపాను పునరావాస కేంద్రాలను నిర్మిస్తాం. ఆహారం, మందులు, తాగునీరు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటాం. ఉప్పాడ సముద్ర కోత సమస్యలకు నిపుణులతో మాట్లాడి జియో ట్యూబ్ ఏర్పాటు చేస్తాం. మత్స్యకారులకు సురక్షిత ప్రాంతాల్లో పక్కా ఇళ్లు నిర్మిస్తాం. బోట్లకు బీమా సౌకర్యం కల్పిస్తాం. మత్స్యకారులకు ప్రమాద బీమా రూ.పది లక్షలు ఇస్తామని వైసీపీ హామీ ఇచ్చింది. కానీ కేవలం రూ. 5 లక్షలే ఇస్తుంది. అది కూడా కేంద్ర ఇస్తున్న రూ. 5 లక్షలు ఇస్తుంది తప్ప రాష్ట్ర ప్రభుత్వం తన వాటా ఇవ్వడం లేదు. మేము అధికారంలోకి రాగానే ప్రమాద బీమా రూ. 10 లక్షలు అందిస్తాం. డెత్ సర్టిఫికెట్లు ఇవ్వడంలో కూడా ఇబ్బందులు ఉన్నాయని మత్స్యకారులు నా దృష్టికి తీసుకొచ్చారు. ప్రమాదవశాత్తు సముద్రంలో పడి చనిపోతే ... మూడు నెలల్లో మృతదేహం దొరకకపోతే వారు చనిపోయినట్లు భావించి బీమా డబ్బులు ఆ కుటుంబానికి వచ్చేలా చేస్తాం. వలలు, బోట్లు, ఇంజన్ల మీద గతంలో 80 శాతం రాయితీ ఉండేది వైసీపీ ప్రభుత్వం వచ్చాక నిలిపివేసింది. ఈ ఐదేళ్లలో ఒక్క రాయితీ కూడా ఇవ్వలేదు. సబ్సిడీ మీద ఇచ్చే డీజిల్ కూడా మత్స్యకారులకు దూరంగా ఉన్న పెట్రోల్ బంకుల్లో ఇస్తున్నారు. ఈ సమస్యలన్నీ పరిష్కరిస్తాం. వేట విరామ సమయంలో అర్హులైన వారందరికీ రూ. 10వేలు అందిస్తాం. ఓటరు గుర్తింపు కార్డుల మాదిరి వేటకు వెళ్లే మత్స్యకారులకు గుర్తింపు కార్డులు ఇస్తాం. మత్స్యసంపదను నిల్వ చేసుకునేందుకు కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేస్తాం. మత్స్యకారుల నుంచి భూములు సేకరిస్తే నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం. మత్స్యకార గ్రామాల్లో విద్య, వైద్యం మెరుగుపరుస్తాం.

**★ హామీలు ఇచ్చామంటే... అమలు చేసి తీరుతాం**

ప్రతి చేతికి పని... ప్రతి చేనుకు నీరు లక్ష్యంతో జనసేన– తెలుగుదేశం– బీజేపీ కూటమి పనిచేస్తుంది. అధికారంలోకి రాగానే అర్హులైన అందరికీ కోతలు లేకుండా వైసీపీ కంటే మెరుగైన సంక్షేమ పథకాలు అందిస్తాం. రాష్ట్రానికి జీవనాడిలాంటి పోలవరాన్ని సకాలంలో పూర్తి చేస్తాం. నదులను అనుసంధానం చేసి ప్రతి ఎకరాను పచ్చగా మారుస్తాం. చేతి వృత్తులు, కుల వృత్తులకు పెద్దపీట వేస్తాం. 50 ఏళ్లు దాటిన ప్రతి బీసీకి ఒకటో తేదీనే రూ. 4 వేలు ఫించన్ అందిస్తాం. స్కూలుకి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15 వేలు చొప్పున ఎంతమంది స్కూలుకు వెళితే అంతమందికి అందిస్తాం. ప్రతి రైతుకు ఏటా రూ. 20 వేల ఆర్థిక సాయం చేస్తాం. ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, ప్రతి మహిళకి నెలకు రూ. 1500 ఇస్తాం. ఆటో డ్రైవర్ల జీవనభృతికి ఇబ్బంది లేకుండా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తాం. పేదలకు కడుపునింపడానికి అన్నా క్యాంటీన్లతో పాటు డొక్కా సీతమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం. బీసీల రిజర్వేషన్లను తిరిగి 34 శాతానికి పెంచుతాం. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి 27 పథకాలను కూటమి అధికారంలోకి రాగానే పునరుద్ధరిస్తాం. అంబేద్కర్ విదేశీ విద్య పేరును తిరిగి అదే పేరుతో ప్రవేశ పెడతాం. పిఠాపురం నియోజకవర్గంలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉంది. గెలిచిన తరువాత నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తిరుగుతాను. ప్రతి సమస్యను అర్థం చేసుకుంటాను. ప్రతి సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటాను.

**★ సజ్జల గారిది ఆధిపత్య అహంకారం**

కూటమి అభ్యర్థులైన అనకాపల్లి ఎంపీ శ్రీ సీఎం రమేష్, పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ పంచకర్ల రమేష్ లకు మద్దతుగా చిరంజీవి గారు మాట్లాడితే ... సజ్జల రామకృష్ణా రెడ్డి గారు తెగ బాధపడిపోతున్నారు. నక్కలు, తోడేళ్లు అంటూ ఏవేవో మాట్లాడుతున్నారు. సింహం సింగిల్ గా వస్తుందని అంటున్నారు. ఆయన గుర్తుంచుకోవాల్సింది మనం మానవ సమాజంలో ఉన్నాం. జంతు ప్రపంచంలో కాదు. చిరంజీవి గారు పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత. రజనీకాంత్ గారు దాదాఫాల్కే అవార్డు గ్రహీత. అలాంటి వారిపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. చంద్రబాబు నాయుడు గురించి రజనీకాంత్ గారు రెండు ముక్కలు మంచిగా మాట్లాడితే దూషించారు. ఇప్పుడు చిరంజీవి గారిని దూషిస్తున్నారు. ఆధిపత్య, అహంకారం అంటే ఇదే. ఎవరూ ఎవరిని మెచ్చుకోకూడదు. వీళ్లకు మాత్రమే బాకాలు ఊదాలి. మేము ఎవరి పల్లకీలు మోయడానికి సిద్ధంగా లేము. అణగారిన వర్గాల పల్లకీ మోయడానికి మాత్రమే రాజకీయాల్లోకి వచ్చాం. సజ్జల గారు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడండి. ఆయనది ఆధిపత్య అహంకారం. ముఖ్యంగా చిరంజీవి గారి గురించి మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడండి. ఒక కుక్కకు రేబిస్ వైరస్ సోకి అందరిని కరుస్తుంటే ... గుంపులుగా వచ్చి దాన్ని బంధిస్తారు. వైసీపీ అనే కుక్కకు రేబిస్ వచ్చింది.. దానిని అందరం కలిసి తన్ని తరిమేయాలి. నేను నా వ్యక్తిగత స్వార్థం చూసుకుంటే నీచుల చేత నా భార్య ను తిట్టించుకునేవాడిని కాదు. నేను ప్రజల కోసం మాటలు పడుతున్నాను. గాజు గ్లాస్ గుర్తుపై ఓట్లు బలంగా గుద్దండి... కూటమి ప్రభుత్వాన్ని తీసుకురండి'' అని కోరారు.

**★ శ్రీ పవన్ కళ్యాణ్ కి రాష్ట్రం మొత్తం లోకలే : శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ**

పిఠాపురం టీడీపీ ఇంఛార్జ్ శ్రీ ఎన్.వి.ఎస్.ఎన్. వర్మ గారు మాట్లాడుతూ.. ''పిఠాపురం నియోజకవర్గం సమస్యల నిలయంగా మారింది. గడచిన ఐదేళ్లలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. ఓఎన్జీసీ, రిలయన్స్ వేస్తున్న రిగ్గులకు మత్స్య సంపద దూరమై మత్స్యకారులు నష్టపోతుంటే ఒక్క రూపాయి కూడా పరిహారం ఇవ్వడం లేదు. వైసీపీ నాయకులు మాత్రం ఆ సంస్థల నుంచి రూ. వెయ్యి కోట్లు దోచుకు తింటున్నారు. గడచిన ఐదేళ్లలో మత్స్యకారులకు కొత్త బోట్లు ఇచ్చింది లేదు, వలలు, ఆయిల్ ఇంజిన్లు ఇచ్చింది లేదు. తుపాన్లు వస్తే బియ్యం కూడా ఇవ్వలేదు. ఎన్డీఏ కూటమి మన మత్స్యకారులను ఇంట్లో బిడ్డల్లా చూసుకుంటుంది. శ్రీ చంద్రబాబు గారి ఆదేశాల మేరకు మన కోసం పని చేసే ఎమ్మెల్యేగా శ్రీ పవన్ కళ్యాణ్ గారిని, ఎంపీగా శ్రీ ఉదయ్ శ్రీనివాస్ గారిని గెలిపించాలి. వంగా గీత శ్రీ పవన్ కళ్యాణ్ గారు నాన్ లోకల్ అని చెబుతున్నారు. పార్టీ అధ్యక్షులకు రాష్ట్రం మొత్తం లోకలే. ఆ మాటకు వస్తే గీతకు ఇక్కడ ఇల్లు ఉందా? ఓట్ల కోసం వెళితే జనం ముఖం మీదే తలుపులు వేస్తుంటే సింపతీ కోసం జ్వరం డ్రామా ఆడుతున్నారు. గడచిన ఐదేళ్లలో రైతుల పంటలు పోయినా రాలేదు. బోట్లు పోయినా రాలేదు. ఇప్పుడు ఓట్ల కోసం వస్తున్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో హార్బర్ నిర్మాణం పూర్తి చేసి కోల్డు స్టోరేజీలు పెడతాం. మత్స్యకారులు, చేనేతలు, శెట్టి బలిజలకు అందుబాటులో ఉంటాం. మత్స్యకారులకు పోయిన బోట్లు, వలలు తిరిగి ఇస్తాం'' అన్నారు.

**★ పిఠాపురం ఎంచుకున్న రోజే శ్రీ పవన్ కళ్యాణ్ విజయం ఖాయమైంది : శ్రీ కృష్ణంరాజు**

పిఠాపురం నియోజకవర్గం బీజేపీ ఇంఛార్జ్ శ్రీ కృష్ణంరాజు మాట్లాడుతూ.. "శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిఠాపురం నియోజకవర్గాన్ని ఎంచుకున్న రోజే విజయం ఖాయం అయిపోయింది. ఈ రోజు నామినేషన్ రోజు నియోజకవర్గ ప్రజలంతా కదిలి వచ్చి పట్టాభిషేకం చేశారు. మనం అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో మోదీ గారు మూడో సారి అధికారంలోకి రావాలి. రాష్ట్రంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో ఎన్డీఏ అధికారంలోకి రావాలి" అన్నారు.



**★ అభివృద్ధి చేసి చూపుతా : శ్రీ ఉదయ్ శ్రీనివాస్**

కాకినాడ ఎంపీ అభ్యర్థి శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. "రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఇష్టారీతిన అప్పులు చేసింది. సంక్షేమం ఇవ్వడానికి అప్పులు చేశామని చెబుతున్నారు. మరి సంపద ఏమయ్యింది..? సంక్షేమం ముసుగులో బీసీలకు, ఎస్సీలకు ఈ ముఖ్యమంత్రి లక్షల కోట్లు దక్కకుండా చేశాడు. కాకినాడ పార్లమెంటు పరిధిలో పోర్టు ఉంది. 60 కిలోమీటర్ల దూరంలో ఎయిర్ పోర్టు ఉంది. రెండింటికీ కనెక్టివిటీ రోడ్డు లేదు. మేము అధికారంలోకి వచ్చాక పోర్టు టూ ఎయిర్ పోర్టు రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తాం. కాకినాడ సెజ్ పేరిట 11 వేల ఎకరాల భూములు రైతుల నుంచి లాక్కున్నారు. పరిశ్రమలు పెట్టింది లేదు. మా ప్రభుత్వంలో పరిశ్రమలు తెచ్చి ఉపాధి కల్పిస్తాం. ఉప్పాడ చీరలకు బ్రాండ్ వాల్యూ పెంచుతాం. ఎన్డీఏ ప్రభుత్వంలో మత్స్య సంపద జాడ తెలిపి వేట లాభదాయకం చేస్తాం. ఇక్కడ వైసీపీ నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వ్యక్తి ఎన్నికల ముందు నెల రోజులు ట్రిప్ వేసి గెస్ట్ హౌసుల్లో గడిపి వెళ్లిపోతారు. మూడుసార్లు ఓడినా ఆయన దగ్గర డబ్బుకి కొదవ లేదు. అందుకు కారణం కాకినాడ ఏరియాలో మైనింగ్ డాన్ అతనే. అదే డబ్బుతో ఓట్లు కొందామని చూస్తున్నాడు. నన్ను గెలిపించండి. కాకినాడ పార్లమెంటు పరిధిలో అభివృద్ధి చేసి చూపుతా'' అన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 24 ఏప్రిల్ 2024







## పిఠాపురం నియోజకవర్గం టీడీపీ ఎస్సీ సెల్ నాయకులతో శ్రీ పవన్ కళ్యాణ్ భేటీ

శతఘ్ని న్యూస్: 'నా మీద పడిన మొదటి కేసు హైదారాబాద్ భీంరావ్ బాడ అని అంబేద్కర్ గారి పేరుతో ఉన్న కాలనీని కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చేస్తే, వారికి అండగా నిలబడేందుకు వెళ్లి పోరాడినందుకు కేసు పడింది' అని జనసేన పార్టీ అధ్యక్షులు, పిఠాపురం నియోజక వర్గం అభ్యర్థి శ్రీ పవన్ కళ్యాణ్ గారు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం చేబ్రోలులోని తన నివాసంలో పిఠాపురం నియోజక వర్గం టీడీపీ ఎస్సీ సెల్ నాయకులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "నా దగ్గర బలంగా పోరాడే ఎస్సీ నాయకుల కంటే, బలమైన ఇంటలెక్చువల్ ఎస్సీ నాయకులు ఉన్నారు. అంబేద్కర్ విద్యా విధాన పథకం పేరు తీసేసి జగన్ విదేశీ విద్యా పథకం అని పేరు మార్చింది వైసీపీ ప్రభుత్వం. అంబేద్కర్ గారి పేరు తీసేసే హక్కు దేశంలో ఎవరికీ లేదు. ఆయన పేరు పెంచే ప్రయత్నం చేయాలి తప్ప పేరు తీసేసే పని చేయకూడదు. నేను అంబేద్కర్ గారి భావజాలం అర్థం చేసుకున్న వాడిని, అన్ని వర్గాలను సమాన న్యాయం జరగాలి అని కోరుకునే వాడిని. రాజధాని భూ సమీకరణ సమయంలో దళితుల అసైన్డ్ భూములకు తక్కువ ధర, ఇతర స్థలానికి ఎక్కువ ధర చెల్లిస్తున్నారని నాకు చెప్తే నేను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాను. నేను ఎస్సీల గౌరవాన్ని ఏ రోజు కూడా తగ్గించే ప్రయత్నం చెయ్యను. నా జీవితంలో చాలామంది ఎస్సీ స్నేహితులు, టీచర్లు ఉన్నారు. వారి వల్లనే నేను ఇంత బలంగా మాట్లాడగలుగుతున్నాను. ఇక్కడ ఇల్లు నిర్మాణం పూర్తయ్యాక ప్రతీ ఒక్కరికీ వచ్చి సమస్యలు చెప్పుకొనేలా, నన్ను కలిసేలా ఏర్పాట్లు చేస్తాను. ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటాను. భారత రాజ్యాంగ రూపకల్పనలో 11 మంది మహిళలు ఉంటే అందులో ఒక దళిత మహిళ ఉంది, అప్పటి నుంచే దళిత మహిళలు చైతన్యవంతంగా ఉన్నారు. వారి అభివృద్ధి కోసం కృషిచేస్తాను. నేను జాషువా విశ్వనరుడిని అర్థం చేసుకున్న వాడిని. మీకు అండగా నిలబడతాను. శ్రీ వర్మ గారు ఎమ్మెల్యే అభ్యర్థి కాకపోయినా ఆయనకు గౌరవం ఇచ్చే బాధ్యత నాది. ఆయనను చట్టసభల్లో కూర్చోబెట్టే బాధ్యత నేను తీసుకుంటాను" అన్నారు.



## శ్రీ పవన్ కళ్యాణ్ అయిదేళ్ళ సంపాదన రూ.114.76 కోట్లు

* ప్రభుత్వానికి చెల్లించిన పన్నులు రూ.73.92 కోట్లు
* అందచేసిన విరాళాలు రూ.20 కోట్లు
* అప్పులు రూ.64.26 కోట్లు



శతఘ్ని న్యూస్: జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిఠాపురం అసెంబ్లీ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన సందర్భంలో గత అయిదు ఆర్థిక సంవత్సరాల ఆదాయం, అప్పులు, చెల్లించిన పన్నుల వివరాలు తెలిపారు. గత అయిదేళ్ళలో శ్రీ పవన్ కళ్యాణ్ గారి సంపాదన రూ.114,76,78,300. ఇందుకు సంబంధించి ఆదాయ పన్నుగా రూ.47,07,32,875, జీఎస్టీకి రూ.26,84,70,000 చెల్లించారు.

శ్రీ పవన్ కళ్యాణ్ గారికి అప్పులు రూ.64,26,84,453 ఉన్నాయి. ఇందులో వివిధ బ్యాంకుల నుంచి రూ.17,56,84,453, వ్యక్తుల నుంచి తీసుకున్నవి రూ.46 కోట్ల 70 లక్షలు ఉన్నాయి.

*** విరాళాలు రూ.20 కోట్లుపైనే**

శ్రీ పవన్ కళ్యాణ్ వివిధ సంస్థలకు, జనసేన పార్టీ చేపట్టే సేవా కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాల నిమిత్తం విరాళాలు అందించారు. ఇందులో జనసేనకు రూ.17,15,00,000 ఉన్నాయి. పార్టీ చేపట్టిన కౌలు రైతు భరోసా, క్రియాశీలక కార్యకర్తలకి ప్రమాద బీమా లాంటి కార్యక్రమాలకు ఉపయోగపడేలా వేర్వేరు సందర్భాలలో విరాళాలు ఇచ్చారు.

వివిధ సంస్థలకు రూ.3,32,11,717 విరాళాలు అందచేశారు. ఆ వివరాలివి..


కేంద్రీయ సైనిక్ బోర్డు – రూ.1 కోటి
పి.ఎం. సిటిజెన్ ఆసిస్టెన్స్ అండ్ రిలీఫ్ ఫండ్ – రూ.1 కోటి
ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి – రూ.50 లక్షలు
తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధి – రూ.50 లక్షలు
శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్ట్ – రూ.30,11,717
పవన్ కళ్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్స్ లెన్స్ – రూ.2 లక్షలు

## అన్న గెలవాలంటూ అర్చక స్వామి సైకిల్ యాత్ర!

శతఘ్ని న్యూస్: ప్రత్తిపాడు మండలం శరభవరం గ్రామానికి చెందిన అర్చకుడు శ్రీ మామిడి వీరరాఘవులు పిఠాపురం నియోజక వర్గంలో జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి గెలుపు కోసం మార్చి 29 నుంచి సైకిల్ పై తిరుగుతూ గ్రామగ్రామాన ప్రచారం చేస్తున్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ చేబ్రోలులోని తన నివాసం దగ్గర శ్రీ వీర రాఘవులుని కలిసి ముచ్చటించారు. శ్రీ వీర రాఘవులు వ్యక్తిగత వివరాలు అడిగి తెలుసుకున్నారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
బుధవారం, 24 ఏప్రిల్ 2024




# వైసీపీ ప్రభుత్వ దమనకాండకు చరమగీతం పాడే సమయం వచ్చింది



* భావి తరాల భవిష్యత్తుకు ఈ ఎన్నికలు ఎంతో కీలకం
* రాష్ట్ర ప్రయోజనాల కోసమే త్యాగాలు చేసి కూటమిగా ముందుకెళ్తున్నాం
* ఎన్డీఏ ప్రభుత్వం అఖండ విజయం సాధించబోతోంది
* ఇళ్లకు తీసుకువెళ్లి పెన్షన్ ఇవ్వకపోతే అది ప్రభుత్వ కుట్రే
* పిఠాపురం అసెంబ్లీ జనసేన అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం మీడియాతో శ్రీ పవన్ కళ్యాణ్
* రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: ఐదేళ్లుగా రాష్ట్రంలో సాగుతున్న ప్రభుత్వ దమనకాండకు చరమగీతం పలికే సమయం ఆసన్నమైంది... ఈ ఎన్నికలు రాష్ట్రానికే కాదు భవిష్యత్ తరాలకు ఎంతో కీలకమైనవి. అందుకోసం టీడీపీ, బీజేపీతో కలసి ఎన్డీఏ భాగస్వామ్య పక్షంగా ముందుకు వెళ్తున్నామని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. 60 నుంచి 70 వేల మంది ప్రజల ఆశీర్వచనాలతో వచ్చి ఈ రోజు పిఠాపురం అసెంబ్లీ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేసినట్టు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో పిఠాపురం ఎంపీడీఓ కార్యాలయంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు జనసేన పార్టీ తరఫున పిఠాపురం అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. రెండు సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి శ్రీ రామసుందర రెడ్డికి అందచేసి ప్రమాణం చేశారు. అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ గారు మీడియాతో మాట్లాడుతూ.. "జనసేన పార్టీ మిగిలిన పార్టీలతో సమంగా బలం పుంజుకున్నప్పటికీ రాష్ట్ర ప్రయోజనాల కోసం త్యాగాలు చేసి ముందుకు వెళ్లాం. మండపేట, రామచంద్రపురం, పెద్దాపురం లాంటి 40 నియోజకవర్గాల్లో బలమైన ప్రజా నాయకులు పార్టీలో ఉన్నప్పటికీ పోటీ నుంచి విరమించుకోవాల్సి వచ్చింది. పిఠాపురంలోనూ బలమైన నాయకులు, ప్రజా సమస్యల మీద అవగాహన ఉన్న నాయకులు శ్రీ వర్మ గారు నా కోసం సీటు త్యాగం చేశారు. ఆయనకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ త్యాగం రాష్ట్ర ప్రయోజనాల కోసమే. వారికి భవిష్యత్తులో ఉన్నత స్థానం లభించాలని కోరుకుంటూ దానికి నా వంతు కృషి ఉంటుందని తెలియచేస్తున్నాను. కాకినాడ పార్లమెంటు అభ్యర్థిగా టీ టైమ్ వ్యవస్థాపకులు శ్రీ ఉదయ్ శ్రీనివాస్ పోటీ చేస్తున్నారు. ఇలాంటి వ్యక్తులు ఎంపీగా ఎన్నిక అయితే మన ప్రాంతంలో ఉపాధి అవకాశాల కోసం, ఓఎన్జీసీ కాలుష్యం తదితర అంశాలపై బలంగా గళం విప్పగలరు. ఇక్కడ మాకు మద్దతు ఇచ్చిన బీజేపీ నాయకులు శ్రీ బుర్రా కృష్ణంరాజు గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. ఎన్డీఏ కూటమి అఖండ విజయం సాధించబోతోంది. దానికి నేటి నామినేషన్ కి మద్దతుగా తరలివచ్చిన అశేష ప్రజానీకమే తార్కాణం.

* వైసీపీ సర్కార్ చేతిలో మీడియా నలిగిపోయింది

నెల మొదటి తేదీన సామాజిక పింఛన్లు ఇళ్లకు తీసుకువెళ్లి ఇవ్వకపోతే దాని వెనుక ప్రభుత్వ కుట్ర ఉన్నట్టే. ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ, డీజీపీ, ప్రభుత్వ అధికారులు అడ్డంకులు కలిగించకపోతే ఫించన్ ఇంటికే చేరుతుంది. ఈ ప్రభుత్వం చేతిలో నలిగిపోయిన మీడియాకి మేము అండగా ఉంటాం. మీ కష్టాల్లో పాలు పంచుకుంటాం. గతంలో ముక్కోణపు పోటీ ఉంది. ఇప్పుడు ఉమ్మడిగా ముందుకు వెళ్లడం వల్ల సమస్యలపై మరింత బలమైన పోరాటానికి అవకాశం ఉంటుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు గారు, పిఠాపురం టీడీపీ ఇంఛార్జ్ శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ గారు, బీజేపీ ఇంఛార్జ్ శ్రీ బుర్రా కృష్ణంరాజు, కాకినాడ ఎంపీ అభ్యర్థి శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, పార్టీ లీగల్ సెల్ ఛైర్మన్ శ్రీ ఇవన సాంబశివప్రతాప్, పార్టీ నాయకులు శ్రీ మర్రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పిఠాపురంలో జన గర్జన

* విజయోస్తూ.. అంటూ దీవించిన పిఠాపురం ప్రజలు
* సమధికోత్సాహంతో వేలాదిగా తరలి వచ్చిన ప్రజానీకం
* జనసేన నాయకులు, జన సైనికులు, వీర మహిళల పరవశం
* హారతులు, పూల వర్షంతో మురిసిన పిఠాపురం
* అంగరంగ వైభవంగా సాగిన శ్రీ పవన్ కళ్యాణ్ నామినేషన్ ఊరేగింపు

శతఘ్ని న్యూస్: హనుమజ్జయంతి రోజున ఇష్ట దైవం ఆశీస్సులతో నామినేషన్ వేసేందుకు జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అభిమానుల కోలాహలం నడుమ ర్యాలీగా వెళ్లారు. పిఠాపురం ప్రజానీకం స్వచ్ఛందంగా ఆయన వెంట తరలిరాగా హనుమాన్ జెండా చేతబూని ఎన్నికల సంగ్రామానికి బయలు దేరారు. ఆ మహాద్భుత ఘట్టం మంగళవారం పిఠాపురం నియోజకవర్గంలో ఆవిష్కృతమైంది. శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిఠాపురం అసెంబ్లీ స్థానం నుంచి జనసేన పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు కార్యక్రమానికి వేలాదిగా ప్రజానీకం మద్దతుగా తరలివచ్చింది. ఎక్కడ చూసినా జనంతో కిక్కిరిసిన రహదారులు, పూల వర్షంతో తడిసి ముద్దయిన పురవీధులు, వేల సంఖ్యలో ద్విచక్ర వాహనాల ర్యాలీలు, జనసేనతో పాటు జాతీయ జెండాలు, టీడీపీ, బీజేపీ జెండాల రెపరెపలు మంగళవారం పిఠాపురాన్ని ముంచెత్తాయి. శ్రీ పవన్ కళ్యాణ్ గారి నామినేషన్ దాఖలు ఘట్టానికి మద్దతుగా తరలివచ్చి విజయోస్తూ అంటూ ఆయన్ని ఆశీర్వదించారు.

* హారతి పట్టి, వీరతిలకం దిద్దిన శ్రీ వర్మ దంపతులు

ఉదయం 9.30 గంటలకు చేబ్రోలులోని ఆయన నివాసంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వీర మహిళలు గుమ్మడి కాయలతో హారతులు పట్టి దిష్టి తీయగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు ముందుకు కదిలారు. నియోజకవర్గ పెద్దలు భారీ మెజారిటీతో మిమ్మల్ని గెలిపిస్తామంటూ ఈ సందర్భంగా ప్రతినబూనారు. అప్పటికే వేలాదిగా తరలివచ్చిన జనసేన, టీడీపీ, బీజేపీ శ్రేణులు జయజయధ్వానాల మధ్య గోకుల్ గ్రాండ్ హోటల్ కి చేరుకున్నారు. అక్కడ నామినేషన్ దాఖలు చేయడానికి బయలుదేరిన శ్రీ పవన్ కళ్యాణ్ గారికి పిఠాపురం టీడీపీ ఇంఛార్జ్ శ్రీ వర్మ గారు, ఆయన సతీమణి హారతులు పట్టి వీర తిలకం దిద్ది సాగనంపగా, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు గారి ఆశీర్వచనాలు స్వీకరించారు. వేద పండితులు దిగ్విజయోస్తూ అంటూ దీవెనలు అందించారు. శ్రీమతి మణి చౌదరి క్రైస్తవ మత ప్రార్థనలు చేసి దీవెనలు ఇచ్చారు. అక్కడి నుంచి కిక్కిరిసిన జన సందోహం మధ్య ర్యాలీగా బయలుదేరి గొల్లప్రోలు ఆర్టీసీ బస్టాండ్ వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రచార రథం మీదకు ఎక్కి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ర్యాలీగా బయలుదేరగా స్థానిక మహిళలు దారి పొడుగునా హారతుల స్వాగతం పలికారు. ప్రతి హారతిని స్వీకరిస్తూ, ఆడపడుచులు, జనసైనికులకు కరచాలనాలు చేస్తూ ముందుకు సాగారు. ఆడపడుచులు హారతులతో వచ్చిన ప్రతి చోటా ఆగి హారతులు స్వీకరించి మరీ శ్రీ పవన్ కళ్యాణ్ గారు ముందుకు సాగారు.

* మండుడెండలోనూ దిక్కులు పిక్కటిల్లేలా..

గొల్లప్రోలు ఎమ్మార్వో ఆఫీస్, బస్టాండ్ సెంటర్, పిఠాపురం దూళ్ల సంత, చర్చ్ రోడ్డు మీదుగా ర్యాలీ సాగింది. మండుటెండను సైతం లెక్క చేయకుండా పిఠాపురం ప్రజానీకం మొత్తం శ్రీ పవన్ కళ్యాణ్ గారి నామినేషన్ కు కదలిరాగా, జనసేనాని కూడా అదే ఉత్సాహంతో సుమారు మూడు గంటలపాటు రోడ్ షోలో పాల్గొన్నారు. శ్రమ శక్తిని గౌరవిస్తూ ఎర్రటి తలపాగా ధరించి, కూటమి పక్షాలకు గౌరవం ఇస్తూ టీడీపీ, బీజేపీ కండువాలను మెడన ధరించి ర్యాలీ ఆద్యంతం ఆకట్టుకున్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారి ప్రచార రథం జాతీయ జెండాతో ముందుకు సాగింది. దూళ్ల సంత ప్రాంతంలో రెల్లి సోదరులు అఖండ మెజారిటీతో జనసేనానిని గెలిపిస్తామంటూ ప్రదర్శించిన బోర్డులు స్వీకరించి ఉత్సాహపరిచారు. ఈ సెంటర్ లో ఎస్సీ సోదరులు పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీకి మద్దతు తెలిపారు.




* మా భవిష్యత్తు నువ్వే పవనన్నా....

నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చిన పిఠాపురం యువత మా భవిష్యత్తు నువ్వే పవనన్నా అంటూ నినదించారు. దృఢ సంకల్పం, తరగని ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తే విజయం తథ్యం అంటూ మరికొంత మంది యువత ప్లకార్డులు ప్రదర్శించారు. పిఠాపురం కోర్టు సెంటర్ లో ర్యాలీకి మద్దతుగా న్యాయవాదులు సైతం బయటకు వచ్చి మేమంతా మీ వెంటే అంటూ నినదించారు. మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు నామినేషన్ పత్రాలతో ఎంపీడీఓ కార్యాలయంలో ప్రవేశించారు. రోడ్ షోలో పిఠాపురం టీడీపీ ఇంఛార్జ్ శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ గారు, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కొణిదల నాగబాబు గారు, కాకినాడ పార్లమెంటు జనసేన అభ్యర్థి శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, బీజేపీ ఇంఛార్జ్ శ్రీ కృష్ణంరాజు, శ్రీ మర్రెడ్డి శ్రీనివాస్ తదితరులు శ్రీ పవన్ కళ్యాణ్ గారితో ఉన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 24 ఏప్రిల్ 2024




## ఆర్య వైశ్యులకు అండగా నిలుస్తాం

* వ్యాపారాలు ప్రశాంతంగా చేసుకొనే పరిస్థితి కల్పిస్తాం
* పిఠాపురం ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులతో శ్రీ పవన్ కళ్యాణ్ సమావేశం

శతఘ్ని న్యూస్: 'గాంధీ మహాత్ముడిలోని పోరాట పటిమ, పొట్టి శ్రీరాములు గారి త్యాగనిరతి చూశాం. వారిలోని సంకల్ప బలం, పోరాట పటిమ ఆర్య వైశ్యులలో ఉంది. ప్రశాంతంగా వ్యాపార వాణిజ్యాలు చేసుకొంటూ ఆర్థిక వృద్ధిలో భాగం అవుతున్నారు. వైసీపీ పాలనలో వారికి రక్షణ కరవైంది ' అని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు తెలిపారు. మంగళవారం సాయంత్రం చేబ్రోలులో పిఠాపురం నియోజక వర్గం ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం టీడీపీ ఇంచార్జీ శ్రీ వర్మ గారు పాల్గొన్నారు. ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న మా జీవితాల్లోకి వైసిపి ప్రభుత్వం వచ్చి ప్రశాంతత లేకుండా చేసింది, రాక్షసులను అంతం చేసేందుకు దేవతలు ఏకం అయినట్లు ఎన్డీయే కూటమిగా మీరు ముందుకు వచ్చి మమ్మల్ని కాపడుతున్నందుకు ధన్యవాదాలు అన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "వ్యాపారస్తులను ఇబ్బందిపెట్టిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం, ఈ ప్రభుత్వం పోవాలి, మీకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం. మీరు ప్రశాంతంగా వాణిజ్య వ్యాపారాలు చేసుకొనే పరిస్థితి తీసుకువస్తాం. ఆర్య వైశ్యులకు అండగా ఉంటాం. దేశం ఇంత బలంగా ఉంది అంటే ఆర్యవైశ్యుడైన మహాత్మ గాంధీ గారి పోరాటం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉంది అంటే అర్యవైశ్యుడైన పొట్టి శ్రీరాములు గారు త్యాగ ఫలితం. మీ బలం మీరు తెలుసుకోవాలి. దక్షిణాఫ్రికాలో రైల్వే స్టేషన్లో రైలు నుండి గాంధి గారిని గెంటేస్తే, ఆయన మన దేశం నుంచి బ్రిటీష్ వారిని గెంటేశారు. ఆర్యవైశ్యులు తాలూకు బలం అలాంటిది. మీరు భయపడకూడదు. ధైర్యంగా ఉండాల్సిన వారు మీరు. పెనుగొండలో వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయ ప్రారంభోత్సవానికి నన్ను ఆహ్వానిస్తే నేను వెళ్ళాను. ఆర్యవైశ్యులతో నా అనుబంధం చిన్ననాటి నుండి ఉంది. నెల్లూరులో నా స్నేహితుడు రమేష్ పుస్తకాలు ఇవ్వడం వల్లనే నేను జ్ఞానం సంపాదించాను. అతను ఒక వైశ్యుడు. ఆర్యవైశ్యులకు రక్షణ కల్పించేందుకు, వారిపై దాడులు లేకుండా చేసేందుకు అట్రాసిటీ తరహా చట్టాలు తీసుకురావాలి అనుకుంటున్నాను. మీరు కోరుకునేది ఆత్మగౌరవం. వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆత్మగౌరవం కోసం ఆత్మబలిదానం చేసుకుంది. అలాంటి ఆత్మగౌరవాన్ని మీకు తీసుకొస్తాను. ప్రజాసేవ కోసం కృషి చేసే వారిలో ఆర్యవైశ్యులు ముందుంటారు, మీరు సమాజం కోసం చేసే సేవలు నాకు తెలుసు. గతంలో భీమవరం వెళ్ళినప్పుడు మావుళ్లమ్మ తల్లికి సేవ చేసుకునే అవకాశం కల్పించమని ఆర్యవైశ్యులు కోరారు. అలాగే ఇక్కడ శ్రీ పాద శ్రీ వల్లభ స్వామి వారి సేవలో భాగస్వామ్యం అడిగారు. నేను మీ ఆకాంక్షను మన ప్రభుత్వం వచ్చాక అమలు జరిగేలా చూస్తాను" అన్నారు.

## రామన్నపాలెం గ్రామంలో మన కోసం మన నాయకర్

శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం: మొగల్తూరు మండలం, రామన్నపాలెం గ్రామంలో మన కోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించిన టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ మరియు వారి కుటుంబ సభ్యులు, నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు బండారు మాధవ నాయుడు మరియు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీ కృష్ణ (చిన్నా). ఈ కార్యక్రమంలో కొల్లాటి గోపీకృష్ణ, కలవకొలను తాతాజీ, బండారు పటేల్ నాయుడు, వలవల నాని, ఆకన చంద్రశేఖర్, గుబ్బల మార్రాజు, బందెల ఎలీషా, మేకల ఆజా, పిప్పళ్ళ రామకృష్ణ, అయితం చిన్ని, ఆకన ఏడుకొండలు, వనమాల శ్రీనివాస్, పిప్పళ్ళ సత్య, ఆకన ప్రకాష్, బొక్కా పెద వెంకట సత్యనారాయణ, కుక్కల రావి, పంపన శ్రీను, ఇంటి ఏడుకొండలు, అడ్డాల బాబ్జీ, అయితం చిన్ని, పులపర్తి సుబ్రమణ్యం, అయితం చందు, కుక్కల మీరయ్య, నాగిడి దుర్గా నాగేశ్వరరావు మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.



## 20వ వార్డులో మన కోసం మన నాయకర్

శతఘ్ని న్యూస్: నరసాపురం పట్టణం 20వ వార్డులో మన కోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించిన టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ మరియు వారి కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి వెంకటేశ్వరరావు, అడ్డాల నాగేశ్వరరావు, గంటా కృష్ణ, పోలిశెట్టి సాంబ, బెల్లంకొండ నాయుడు, దేసినీడి గంగాధర్, గ్రంధి నాని, తోట అరుణ, కొప్పాడి కృష్ణవేణి, పోలిశెట్టి నళిని, గన్నబత్తుల ప్రసాద్, కొప్పాడి కనకరాజు, బొమ్మిడి నాగరాజు, కూనప రెడ్డి రామకృష్ణ, నల్లి రాజేష్, మంచెం శ్రీను, తాతాజీ, మద్దాల రాజా, జెట్టి భాస్కర్, నాగ సాయి మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి ఎన్.డి.ఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి – శ్రీమతి వినుత కోటా




శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా మంగళవారం తొట్టంబేడు మండలం, పొయ్య, పొయ్య కొత్తూరు, చిన్న సింగమల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే స్థానానికి టీడీపీకి సైకిల్ గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని, పార్లమెంట్ ఎంపీ స్థానానికి బీజేపీకి కమలం గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది. ఉమ్మడి ప్రభుత్వం లో పవన్ కళ్యాణ్, నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన తొట్టంబేడు మండల అధ్యక్షులు పేట చంద్ర శేఖర్, జనసేన – టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 24 ఏప్రిల్ 2024


## తాడేపల్లిగూడెం పట్టణంలో జోరుగా జనసేన ప్రచారం



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం పట్టణంలోని 16వ వార్డులో మంగళవారం కూటమి ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వల్ల బాబ్జి, ఈతకోట తాతాజీ ముగ్గురూ కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రజలకు ఏం భరోసా ఇస్తుందో వివరిస్తూ.. జగన్ ప్రజలను ఏ విధంగా మోసం చేశారో జగన్ వస్తే రాష్ట్రానికి ఎంత ప్రమాదమో తెలియజేస్తూ ముందుకు సాగారు. పట్టణంలోని టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీగా ఈ ప్రచారంలో పాల్గొని ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ కి గ్లాస్ గుర్తుకు, ఎంపీ అభ్యర్థి భూపతి రాజు శ్రీనివాస్ వర్మకి కమలం గుర్తుకు ఓటు వేయాలంటూ అభ్యర్థించారు. నిప్పులు చెరిగే ఎండను సైతం లెక్కచేయకుండా ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా కార్యకర్తలు, నాయకులు, జనసైనికులు ప్రజలు అభిమానులు కూటమి ప్రచారానికి బ్రహ్మరథం పట్టారు.

## నామినేషన్ ను విజయం చేసినందుకు కృతజ్ఞతలు: బొమ్మిడి నాయకర్



శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గంలో జరిగిన వారాహీ విజయ భేరి, భారీ బహిరంగ సభను అలాగే నామినేషన్ సందర్భంగా నరసాపురం జనసేన పార్టీ కార్యాలయం దగ్గరి నుంచి సబ్ కలెక్టర్ వారి కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్ ను ఇంతటి ఘన విజయం చేసి మీ ఆశీర్వాదాలు అందజేసిన ప్రతీ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులకు, వీరమహిళలకు అలాగే నియోజకవర్గ ప్రజానీకం అందరికీ ఒక ప్రకటన ద్వారా మనః పూర్వక ధన్యవాదాలు తెలియజేసిన టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్.

## తెలుగు దేశం జి ఎమ్ హరీష్ బాలయోగి నామినేషన్



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా: తెలుగుదేశం–జనసేన–బీజేపీ ఉమ్మడి అభ్యర్థి తెలుగు దేశం పార్లమెంట్ అభ్యర్థి జీఎం హరీష్ బాలయోగి 24వ తేదీ బుధవారం నామినేషన్ వేయనున్నారు. ఈ కార్యక్రమం ఉదయం 9– 30గంటలకు మహిపాలవీధి శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద నుండి ప్రారంభమగును. నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, బాలయోగివారి అభిమానులు ప్రజలు అందరూ హాజరై, విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో కోరారు.

## రాక్షస పాలన అంతానికి తొలిఅడుగు పడింది



శతఘ్ని న్యూస్: గుంటూరు: ఐదేళ్లుగా రాష్ట్రంలో జరుగుతున్న రాక్షస పాలనను అంతం చేసేందుకు వేలాదిమంది ప్రజలు తొలి అడుగువేస్తూ కదం తొక్కటం శుభపరిణామమని గుంటూరు పార్లమెంట్ ఉమ్మడి కూటమి టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు రాజకీయ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో సోమవారం జరిగిన కూటమి ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, అసెంబ్లీ పశ్చిమ, తూర్పు అభ్యర్థులు గల్లా మాధవి, నసీర్ అహ్మద్ ల నామినేషన్ కార్యక్రమం విజయవంతం అయిన సంగతి తెలిసిందే. ఈ నేపధ్యంలో జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అభ్యర్థులు పెమ్మసాని చంద్రశేఖర్, గల్లా మాధవిలకు స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ వైసీపీ దుర్మార్గపు పాలనపై ప్రజల్లో ఎంతటి ఆగ్రహావేశాలు నెలకొన్నాయో నామినేషన్ కార్యక్రమం ద్వారా తేటతెల్లమైందన్నారు. వైసీపీ పాలనను ప్రజలు ఇక భరించే స్థితిలో లేరంటూ పేర్కొన్నారు. ఇక అతికొద్ది రోజుల్లోనే రాష్ట్ర రాజకీయాల్లో నవశఖం ప్రారంభమవుతుందని పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి మాట్లాడుతూ ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా తమకు మద్దతు తెలిపేందుకు తమ వెంట నడుస్తూ ఆశీస్సులు అందచేసిన ప్రజలకు తన జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. రాజకీయాల్లో అవినీతిని, అక్రమ సంపాదనకు అరికట్టాల్సిన అవసరముందన్నారు. ఇందుకు ప్రజలు విజ్ఞతతో ఆలోచించి జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి కూటమి అభ్యర్థులకు ఆశీస్సులు అందించాలని మాధవి కోరారు. కార్యక్రమంలో ఉగ్గిరాల సీతారామయ్య, నిమ్మల శేషయ్య, తాళ్ళ వెంకటేష్, ముజీబ్, దారం అనిత, శ్రీరామ్ ప్రసాద్, రుస్తుం బాబు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేస్తా: అయితా బత్తుల ఆనందరావు

శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా: గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో మంగళ వారం మండలంలో నడిపూడి, పాలగుమ్మి గ్రామాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన, టిడిపి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు. ప్రచారంలో అడుగడుగున జగన్ పాలన గురించి చెప్పుకొచ్చి డ్రైన్లు కరెంటు మంచినీరు సరిగా లేవని ప్రజలు ఆనందరావు దృష్టికి తీసుకువచ్చారు. మా పార్టీ తెలుగుదేశం రాగానే మీ అందరికీ కాలనీలలో డ్రెయిన్ లు,మంచినీరు కొరత రాకుండా అందుబాటులో తీసుకొస్తామని ఆనందరావు హామీ ఇచ్చారు, కొంతమంది మహిళలు ఇల్లు మధ్యలోనే నిలిచిపోయాయని, తమకు ఎటువంటి రుణాలు మంజూరు కాలేదని, దానివల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. దాంతో ఆనందరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే గృహ రుణాలు మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. ఇప్పటి వరకూ రాజధాని లేని రాష్ట్రంగా నిలిచిపోయిందని, టిడిపి అధికారంలోకి రాగానే అమరావతిని రాజధాని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెచ్చేటి చంద్రమౌళి, పెచ్చెట్టి విజయలక్ష్మి, బొర్రా ఈశ్వరరావు, చెరుకురి సాయిరాం, లింగోలు పండు. సుధా చిన్న . డాక్టర్ మానస అధికారి వెంకటలక్ష్మి, అధికారి బాబ్జి, కడియం సత్యనారాయణ, కుదుపూడి శీను, కుడుపూడి సూరిబాబు, గోసంగి శ్రీను, పెద్దిరెడ్డి రాము నల్లా వెంకటేశ్వరరావు, కుంపట్ల నాయుడు, అరిగెల మహేష్, నల్లా బ్రహ్మాజీ, తిక్కా సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



## నిమ్మక జయకృష్ణ నామినేషన్ ను విజయవంతం చెయ్యండి




శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం: ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సంయుక్త కార్యదర్శి జనసేన జానీ మాట్లాడుతూ పాలకొండ నియోజకవర్గం జనసేన టీడీపీ బీజేపీ మండల నాయుకులు మరియు గ్రామ నాయుకులు ఉమ్మడి పార్టీల నియోజకవర్గం నాయుకులు ప్రజలు అందరికి నా యొక్క విన్నపం 24 – 04 – 2024 బుధవారం ఉదయం 10 గంటలకు అందరూ సీతంపేట ఐ.టి.డి.ఏ ఆఫీస్ దగ్గర ఉమ్మడి పార్టీల బలపరిచిన జనసేన నాయుకులు నిమ్మక జయకృష్ణ నామినేషన్ సందర్భంగా ప్రతి గ్రామం నుంచి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరుకుంటున్నాను, నామినేషన్ కార్యక్రమం ఎలా ఉండాలి అంటే జయకృష్ణ గెలుపు ఊరేగింపులా ఉండాలి అని కోరుకుంటున్నాను, కచ్చితంగా 2024 ఉమ్మడి ప్రభుత్వం వస్తుంది. పాలకొండ నియోజకవర్గం జనసేన గెలుస్తుంది కనుక ఉమ్మడి పార్టీకి ఒకే ఒక్క అవకాశం ఇవ్వాలి అని పార్టీలకి అతీతంగా ప్రజలు అందరిని కోరుకుంటున్నాని జనసేన జానీ తెలిపారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 24 ఏప్రిల్ 2024





## ప్రజాగళం బహిరంగ సభను జయప్రదం చేయండి



శతఘ్ని న్యూస్: విజయనగరం అశోక్ బంగ్లాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేపు సాయంత్రం కలెక్టరేట్ జంక్షన్ లో నిర్వహించు "ప్రజాగళం" బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మరియు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఈనెల 24వ తేదీన సాయంత్రం 5 గంటలకు విజయనగరం కలెక్టరేట్ జంక్షన్ లో "ప్రజాగళం" భారీ బహిరంగ సభ జరుగుతుంది అని పత్రికా సమావేశంలో తెలిపారు. ఈ భారీ బహిరంగ సభకు విజయనగరం నియోజకవర్గం లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు. మరియు బుధవారం ఉదయం 8.30 గంటల వరకు అశోక్ బంగ్లాలో మన అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు అనంతరం బయలుదేరి ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి నామినేషన్ దాఖలు చేయడానికి విజయనగరం మండల తహసీల్దార్ కార్యాలయానికి వెళ్తారని, ఈ నామినేషన్ కార్యక్రమం నిరాడంబరంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేసారు. కావున ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటికీ జనసేన – టీ.డీ.పీ- బీజేపీ పార్టీల త్రిశూల వ్యూహం




శతఘ్ని న్యూస్: రాజానగరం: రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా జనసేన పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు ప్రజలకు చేరువ చేస్తూ రాజానగరం నియోజకవర్గంలో రాజానగరం మండలం కలవచర్ల గ్రామంలో ప్రతీ ఇంటికీ తిరుగుతూ...ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.... ప్రజా పరిపాలన తీసుకురావడానికి... మన ఆశలకు, ఆకాంక్షలకు వారధి రాజానగరం నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి జనసేన – తెలుగుదేశం –బిజెపి పార్టీలు బలపరచిన మన ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ గారిని అఖండ మెజారిటీతో గెలిపించండి అని అభ్యర్థించిన శ్రీమతి తోట ప్రత్యూష దేవి. ఈ కార్యక్రమంలో జనసేన- తెలుగుదేశం – బిజెపి పార్టీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దాట్ల సీతారామూర్తి రాజుని కలిసిన బత్తుల బలరామకృష్ణ



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, రాజానగరం మండలం, కలవచర్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దాట్ల రవి తండ్రి దాట్ల సీతారామూర్తి రాజుని కలిసి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న రాజానగరం నియోజకవర్గం జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేసిన వికలాంగుడిని అభినందించిన బత్తుల



శతఘ్ని న్యూస్: రాజానగరం మండలం, సూర్యారావుపేట గ్రామంలో ఒక వికలాంగుడు ప్రజలు ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఆయన చేసిన సేవలను గుర్తించి రాజానగరం నియోజకవర్గం జనసేన, తెలుగుదేశం, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ మరియు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి సత్కరించడం జరిగింది.

## పవన్ కళ్యాణ్ నామినేషన్ లో పాల్గొన్న అళహరి సుధాకర్



శతఘ్ని న్యూస్: పిఠాపురంలో అంజనీ పుత్రుని జన్మదినం రోజున అంజనా పుత్రుడు జనసేన పార్టీ అధ్యక్షుడి నామినేషన్ సందర్భంగా వారికి విజయోస్తు తెలుపుతూ రాలీలో కావలి నియోజకవర్గ ఇంఛార్జి అళహరి సుధాకర్ అదేవిధంగా ఈ ర్యాలీలో స్వచ్ఛందంగా పాల్గొన్న సుమారు 39-40 వేల మంది ప్రజలతో అన్ని రోడ్లు జలసముద్రంలా మారిన వైనం ఊపు చూస్తుంటే అల్ టైం రికార్డు సృష్టించేలా ఉన్నారు పవన్ కళ్యాణ్ గారు అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనసేన స్టేట్ నాయకులను కూడా కలుసుకున్నాను అన్నారు.

## జనసంద్రం నడుమ జనసేన నామినేషన్ పర్వదినం





శతఘ్ని న్యూస్: జనసేన, టిడిపి, బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు తిరుపతి అర్బన్ ఎమ్మార్వో ఆఫీస్ నందు నామినేషన్ దాఖలు చేశారు. ఎస్వీ యూనివర్సిటీ ఎన్టీఆర్ స్టేడియం వద్ద నుంచి జనసంద్రం నడుమ ర్యాలీగా బయలుదేరి, మ్యూజిక్ కాలేజ్ కూడలి నందు గల జ్యోతిరావు పూలే గారి విగ్రహానికి పూలమాలలు వేసి, తిరుపతి అర్బన్ ఎమ్మార్వో ఆఫీస్ నందు మంగళవారం జనసేన, టిడిపి, బిజెపి పార్టీల నేతలు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నరసింహ యాదవ్, మబ్బు దేవ నారాయణ రెడ్డి, జేబీ శ్రీనివాస్, ఊకా విజయకుమార్, కోడూరు బాలసుబ్రమణ్యం, పులిగోరు మురళి, చిన్నబాబు, దంపూర్ భాస్కర్ యాదవ్, శ్రీధర్ వర్మ, అన్నా రామకృష్ణ, సంధ్య యాదవ్, మహేష్ యాదవ్, పాటకం వెంకటేష్, కంకణాల రజనీకాంత్, బిజెపి.. శాంతా రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, చంద్రప్ప, పొన్నగంటి భాస్కర్, సామంచి శ్రీనివాసులు, పెనుబాల చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యం యాదవ్, ముని సుబ్రహ్మణ్యం, జనసేన జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి ప్రసాద్, ఇంచార్జ్ కిరణ్ రాయల్, నగర అధ్యక్షుడు రాజారెడ్డి, మదన్, జగన్, శివ, ఆకె పాటి సుభాషిని, కీర్తన, వనజ, పొలకల మల్లికార్జున్, ఆనంద్, మరియు ముఖ్య నేతలతో కలిసి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి వేలాదిగా కూటమి శ్రేణులు, పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసైనికులు, వీరమహిళలు, తెలుగు తమ్ముళ్లు, బిజెపి నేతలు మరియు మూడు పార్టీల కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానికంగా తిరుపతిలో అక్రమాలకు, ఆగడాలకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తామని, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడనున్నదని, ఉమ్మడి మేనిఫెస్టో ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, యువత భవిష్యత్తుకు పెద్దపీట వేస్తామన్నారు. ముఖ్యంగా మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ప్రత్యేకించి మహిళల అభివృద్ధికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రెండు పార్టీలతో పొత్తు పెట్టుకున్నారని తెలియజేశారు. లా అండ్ ఆర్డర్ ను దారిలో పెట్టడమే బిజెపి, టిడిపి, టిడిపి జనసేన పార్టీల ముఖ్య ఉద్దేశమన్నారు. డబుల్ ఇంజన్ సర్కారు వస్తే కేంద్రంతో పాటు రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని పలు కంపెనీలు ఏపీకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజలు పడుతున్న అష్ట కష్టాల నుంచి గట్టెక్కించేందుకు చంద్రబాబు నాయుడు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఎంతో దోహదపడుతుందన్నారు. దేశంలోనే ఆంధ్ర రాష్ట్రం ను అభివృద్ధి చేసి ప్రజల మన్ననలను పొందడమే ఎన్డీఏ కూటమి లక్ష్యం అని వాపోయారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుపతి తిరుమల లో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పడమే తమ లక్ష్యం అని, తిరుపతిలో ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి ఎక్కడ జరగలేదని, ఒక్క భూమన కరుణాకర్ రెడ్డి కుటుంబం మాత్రమే అభివృద్ధి జరిగిందని, వారి సొంత స్వలాభం కోసం ప్రజల సొమ్ము అయిన కార్పొరేషన్ నిధులతో కొన్ని రోడ్లను వేసి తిరుపతిని సింగపూర్ లా తీర్చిదిద్దామని గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. తిరుపతిలో ఎన్నడూ చూడని విధంగా మరింత అభివృద్ధి చేసి చూపెడతామని, తనకు ఒక అవకాశం కల్పించాలని స్థానిక పూర్వ ప్రజలను కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు అభ్యర్థించారు. గతంలో బై ఎలక్షన్ సందర్భంగా.. పక్క జిల్లాల నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా దొంగ ఓటర్లను తీసుకొని వచ్చి పెద్ద ఎత్తున దొంగ ఓట్లను తిరుపతిలో వైసీపీ నమోదు చేయించి గెలుపొందిన సంగతిని గుర్తు చేశారు. గత కార్పొరేషన్, కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎలక్షన్లలో దౌర్జన్యాలకు దాష్టికాలకు పాల్పడి గెలిచిన విధంగా ఈ ఎలక్షన్లలో కూడా గెలవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుట్రలు పన్నుతున్నారన్నారు. ఎల్లప్పుడూ కుట్రలతో రాజకీయాలు చేయలేరని ప్రజల మన్ననలను పొందాలని వైసిపి పాలనలో ప్రజలు విసిగిపోయి ఉన్నారని, తిరుపతిలో కచ్చితంగా గెలుపు ఎన్డీఏ కూటమిదేనని సుగుణమ్మ, భాను ప్రకాష్ రెడ్డి, డాక్టర్ హరిప్రసాద్, కిరణ్ రాయల్ లు ఆశాభావం వ్యక్తం చేశారు.